సత్యమేవ జయతే

# సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16 వెల: ₹ 5.00

సంపుటి: 10

సంచిక: 314



'గ్రామాల్లో సంపద పెరగాలి.
పెరిగిన సంపద గ్రామీణ ప్రజలకే చెందాలి'

## ఇద్దరు భారతీయులకు మెగసెసే అవార్డు



భరత్ వాత్వానీ



సోనమ్ వాంగ్‌చుక్

ఆసియన్ నోబెల్‌గా పేరుగాంచిన రామన్ మెగసెసే అవార్డుకు ఈ ఏడాది ఇద్దరు భారతీయులు ఎంపికయ్యారు. వీధుల్లో మతిస్థిమితం లేకుండా తిరుగుతున్న వ్యక్తులకు ఉచిత చికిత్స అందిస్తున్న సైకియాట్రిస్ట్ భరత్ వాత్వానీతోపాటు లడఖ్ యువత జీవితాల్లో మార్పు తెచ్చిన ఇంజనీర్ సోనమ్ వాంగ్‌చుక్‌లను ఈ అవార్డు వరించింది.

-వివరాలు 13లో

# భారతీయులకు మెగసెసె




**ఆగస్టు 10న మనీలాలో అవార్డుల ప్రదానం**

మనీలా: ఆసియన్ నోబెల్‌గా పేరుగాంచిన రామన్ మెగసెసె అవార్డుకు ఈ ఏడాది ఇద్దరు భారతీయులు ఎంపికయ్యారు. వీధుల్లో మతిస్థిమితం లేకుండా తిరుగుతున్న వ్యక్తులకు ఉచిత చికిత్స అందిస్తున్న మానసికవైద్యుడు భరత్ వాత్వానీతో పాటు లడఖ్ యువత జీవితాల్లో వెలుగునింపిన ఇంజనీర్ సోనమ్ వాంగ్‌చుక్‌లను ఈ అవార్డు వరించింది. ముంబైకి చెందిన వాత్వానీ.. వీధుల్లో తిరుగుతున్న మతిస్థిమితం లేనివారికి ఆహారం, ఆశ్రయం ఇవ్వడంతో పాటు ఉచిత చికిత్సను అందిస్తున్నారనీ మెగసెసె ఫౌండేషన్ ప్రశంసించింది. 1988లో శ్రద్ధ రిహాబిలిటేషన్ ఫౌండేషన్‌ను స్థాపించి వాత్వానీ దంపతులు ఎనలేని సేవచేస్తున్నారు. 'త్రీ ఇడియట్స్' సినిమాలో ఆమిర్ ఖాన్ పాత్రకు స్ఫూర్తిగా నిలిచిన ఇంజనీర్ వాంగ్ చుక్.. తన విభిన్నమైన, సృజనాత్మక బోధనా పద్ధతులతో ఈశాన్య భారతం,లడఖ్ యువత జీవితాల్లో మార్పు తీసుకొస్తున్నారని ఫౌండేషన్ కితాబిచ్చింది. వీరిద్దరితో పాటు కంబోడియాకు చెందిన యూక్ ఛాంగ్, తూర్పు తైమూర్‌కు చెందిన మరియా డీ లౌర్డెస్, ఫిలిప్పీన్స్‌కు చెందిన హోవర్డ్ డీ, వియత్నాంకు చెందిన హోథి హోంగ్ యన్‌లు అవార్డుకు ఎంపికయ్యారు. విజేతలకు ప్రశంసా పత్రంతో పాటు మెగసెసె ముఖాకృతి ఉన్న మెడల్, రూ.20.6 లక్షల నగదు బహుమతి ప్రదానంచేయనున్నారు. ఫిలిప్పీన్స్ రాజధాని నగరంలో మనీలాలో ఉన్న సాంస్కృతిక కేంద్రంలో ఆగస్టు 10న ఈ అవార్డులను ప్రదానం చేయనున్నారు.

# ఫేస్‌బుక్ డేటా దుర్వినియోగంపై విచారణ

**రాజ్యసభలో వెల్లడించిన మంత్రి రవిశంకర్ ప్రసాద్**

న్యూఢిల్లీ: ఫేస్‌బుక్ వినియోగదారుల సమాచారాన్ని 'కేంబ్రిడ్జ్ అనలిటికా' సంస్థ దుర్వినియోగం చేసిందన్న ఆరోపణలపై సీబీఐ విచారణ జరుపుతుందని కేంద్రం తెలిపింది. ఐటీ, న్యాయ శాఖ మంత్రి రవిశంకర్ గురువారం రాజ్యసభలో ఈ మేరకు ప్రకటన చేశారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టాన్ని కేంబ్రిడ్జ్ అనలిటికా ఉల్లంఘించిందో? లేదో? సీబీఐ నిర్ధారిస్తుందని తెలిపారు. ఫేస్‌బుక్, కేంబ్రిడ్జ్ అనలిటికాకు నోటీసులు జారీచేయగా, డేటా చౌర్యం ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని ఫేస్‌బుక్ బదులిచ్చిందని చెప్పారు. సోషల్ మీడియాలో వదంతులు వ్యాపిస్తుండటంపై సభ్యులు ఆందోళన వ్యక్తం చేయడంతో నకిలీ వార్తలు, విద్వేషపూరిత సమాచార కట్టడికి మార్గాలు కనుగొనాలని ఆ సంస్థలను ఆదేశించినట్లు చెప్పారు.

### మనుషుల అక్రమ రవాణా బిల్లు..

మనుషుల అక్రమ రవాణా నిరోధించేందుకు ప్రవేశపెట్టిన బిల్లును గురువారం లోక్‌సభ ఆమోదించింది. కాంగ్రెస్, సీపీఎం బిల్లును స్థాయీ సంఘానికి పంపాలని డిమాండ్ చేయగా, చట్టం చేయడానికి ఇప్పటికే ఆలస్యమైందని మహిళా, శిశు సంక్షేమ మంత్రి మేనకా గాంధీ బదులిచ్చారు. బాధితులను దృష్టిలో పెట్టుకునే ఈ చట్టం తెస్తున్నామని, దోషులకు శిక్షలు పడే రేటు పెరుగుతుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. బాధితులు, సాక్షులు, ఫిర్యాదుదారుల వివరాలను గోప్యంగా ఉంచేలా ఈ బిల్లులో నిబంధనలు చేర్చారు.

### మూడేళ్లలో అధ్యాపక పోస్టుల భర్తీ

వర్సిటీలు, కాలేజీల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను మూడేళ్లలోగా భర్తీ చేయాలని వర్సిటీలను కేంద్రం ఆదేశించింది. ఆలిండియా సర్వే ఆన్ హైయ్యర్ ఎడ్యుకేషన్ 2016–17 ప్రకారం దేశవ్యాప్తంగా 3,06,017 అధ్యాప పోస్టులు ఖాళీగా ఉన్నాయని మానవ వనరు అభివృద్ధి మంత్రి జవడేకర్ చెప్పారు. వీటి 1,37,298 పోస్టులు పట్టణ ప్రాంతాల్ల 1,68,719 అధ్యాపక పోస్టులు గ్రామీ ప్రాంతాల్లో ఉన్నాయి.

### మహిళల సాధికారతకు కొత్త పథకం

ప్రజల భాగస్వామ్యం ఆధారంగా గ్రామీ మహిళలకు సాధికారత కల్పించేందు 'మహిళా శక్తి కేంద్ర' పథకాన్ని ప్రారంభి న్నట్లు కేంద్ర స్త్రీ, శిశు సంక్షేమశాఖ సహా మంత్రి వీరేంద్ర రాజ్యసభకు తెలిపా 2017–20 మధ్యకాలంలో ఈ పథకం అమ కయ్యే వ్యయాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా 60:40 నిష్పత్తిలో భరిస్తాయి. పంచాయి స్థాయి కార్యక్రమంలో భాగంగా 115 జిల్లా ప్రభుత్వం ఎంపిక చేసిన విద్యార్థి వాలంటీ గ్రామీణ మహిళల అభివృద్ధి, సంక్షేమం కోస ప్రభుత్వాలు తెచ్చిన పథకాలతో పాటు ఇత సామాజిక సమస్యలపై అవగాహన కల్పిస్తా కుమార్ పేర్కొన్నారు.